ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జగిత్యాల

జిల్లా వార్తలు


5★★

శనివారం 4 మే 2024



దశాబ్దాలుగా ఒకేచోట విధులు 7లో..

అంజన్న హుండీల ఆదాయం రూ.88లక్షలు 7లో..



సభకు హాజరైన ప్రజలు

కాంగ్రెస్‌లో నూతనోత్తేజం

- రాజారాంపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి సభ సక్సెస్
- భారీగా తరలివచ్చిన జనం
- పత్తిపాక రిజర్వాయర్ మంజూరుకు హామీ
- పాలకుర్తి లిఫ్ట్ పనుల పూర్తికి భరోసా
- రామంగుండంలో 800 మెగావాట్లతో పవర్ స్టేషన్ ఏర్పాటు
- హస్తం పార్టీలో రేవంత్ జోష్...

జగిత్యాల, మే 3 (ఆంధ్రజ్యోతి): హస్తం పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కొత్త జోష్ నింపింది. పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలోని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం రాజారాంపల్లి గ్రామ శివారులో నిర్వహించిన జన జాతర సభ సక్సెస్ కావడం కాంగ్రెస్ నేతల్లో సంబరాన్ని నింపింది. పలు అసెంబ్లీ నియోజకవర్గాల భారీగా జనం తరలిరావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మండుతున్న ఎండల్లోనూ సభకు జగిత్యాల, కరీంనగర్, మంచిర్యాల జిల్లాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజారాంపల్లి శివారులో డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన జన జాతర బహిరంగ సభ వి జయవంతమైంది. సుమారు మూడు గంటలు సీఎం ఆలస్యంగా వచ్చినప్పటికీ సభకు హాజరైన జనం ఓపికగా వేచి చూశారు. ముఖ్యమంత్రి సభా వేదిక వద్దకు వచ్చి అభివాదం చేస్తూ వారిలో మరింత ఉత్సాహాన్ని నింపారు.

సంక్షేమం..విమర్శలు...

జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి తొలుత అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. తరువాత బీజేపీ, బీఆర్ఎస్‌లను లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పించారు. దాదాపు 33 నిమిషాల పాటు సీఎం ప్రసంగం కొనసాగింది. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలకు అడుగడుగున కష్టాలు ఎదురయ్యాయని విమర్శించారు. నిధులున్న అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని మండిపడ్డారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేస్తానని హామీనిచ్చారు. రిజర్వేషన్ల రద్దుకు ప్రయత్నిస్తున్న బీజేపీని బొందపెట్టాలని పిలుపు నిచ్చారు. రిజర్వేషన్లు ఉండాలంటే పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ గెలవాలని కోరారు.

సింగరేణి పరిశ్రమలో సుమారు 50 వేల కార్మికులు ఈ ప్రాంతంలో ఉన్నారని, వారంత గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు పలికారన్నారు. ఈ ప్రాంతం నుంచి ప్రధానిగా పీవీ నర్సింహారావు, స్పీకర్‌గా శ్రీపాదరావు, వెంకటస్వామి తదితరులు రాణిం చి గుర్తింపు తెచ్చారన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిం చే బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం ప్రకటించారు. బీఆర్ఎస్ హయాంలో మంత్రిగా వ్యవహరించిన కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి శూన్యమని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కొప్పుల ఈశ్వర్‌ను ఓడించినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఆయనకే అవకాశం ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. కొప్పుల ఈశ్వర్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.



అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, వినోద్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

గడ్డం వంశీని పార్లమెంట్‌కు పంపాలి...

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీపై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డం వంశీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ఇచ్చిన హామీలతో పాటు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసు కవెళ్లడానికి కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించాల్సిన అవసర ముందన్నారు. ఈ మేరకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మంత్రి శ్రీధర్ బాబుచే వేదికపై నుంచి హామీ తీసుకున్నారు. గడ్డం వంశీకి రెండు లక్ష మెజార్టీ అందిస్తామని ప్రజలచే అనిపించారు. నియోజకవర్గం నుంచి రెండు లక్షల మెజార్టీ తీసుకొని రావడం మీ బాధ్యత అని, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పనులు నిర్వహించడం బాధ్యత తాను తీసుకుంటానని హామీనిచ్చారు.

యువతను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్..బీజేపీలదే

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ధర్మపురి/వెల్గటూరు/ఎండపల్లి: రాష్ట్రంలో యువతను ఉద్యోగాలు, ఉపాధి పేరిట మోసానికి గురిచేసిన ఘనత బీఆర్ఎస్, బీజేపీలదేనని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఉపాధి మార్గం చూపకుండా బీఆర్ఎస్ సర్కారు అన్యాయం చేసిందని, కేంద్రంలో ఉన్న బీజేపీ పట్టించుకోలేదని ఆరోపించారు. యువతరానికి స్ఫూర్తిగా ఉన్న గడ్డం వంశీని అభ్యర్థిగా కాంగ్రెస్ నిలబెట్టిందన్నారు. ధర్మపురి, కొండగట్టు, వేములవాడ తదితర పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్ధమైన కార్యక్రమాన్ని తీసుకోవాలన్న ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చి ఆరు గ్యారెంటీలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యతగా స్వీకరించిందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

పత్తిపాక రిజర్వాయర్ ఏర్పరిచి సాగు నీరు అందించాలి

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి నియోజకవర్గంలో పత్తిపాక రిజర్వాయర్ ఏర్పరిచి రైతులకు సాగు నీరు అందించాలని సీఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. 15ఏళ్లుగా ఒకటే జెండా, ఒకటే పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జంగనాథ ప్రాజెక్టు అధునీకరిస్తామన్నారు. గోదావరిపై ఆదారపడ్డ లిఫ్టులను ప్రభుత్వం అభివృద్ధి చేసేలా ప్రయత్నిస్తామన్నారు. ధర్మపురిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఐటీఐ కళాశాల ఏర్పాటు, ధర్మపురి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు,బస్ డిపో ఏర్పాటు తదితర అంశాలను సీఎం దృష్టికి తీసు కవచ్చి పరిష్కరించాలని కోరారు.

సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు...

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్ర మాల కోసం సీఎం వరాల జల్లు కురిపించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరిన మేరకు పలు హామీలను ఇస్తున్నట్లుగా ప్రకటించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను మంజూరు చేస్తానని, రైతుల సాగు నీటి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చారు. పాలకుర్తి లిఫ్ట్ పనులను పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని హామీనిచ్చారు. రామగుండంలో 800 మెగా వాట్ల పవర్‌స్టేషన్ నిర్మించడానికి ప్రయత్నిస్తామన్నారు. ఈ ప్రాంతంలో అధికంగా ఉన్న నేత కాని కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొ రేషన్ ఏర్పాటు డిమాండ్‌ను మంజూరు చేస్తానని హామీనిచ్చారు. మం చిర్యాలలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు వ్యవహారంపై పరి శీలన జరిపి సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఆదరించండి..అభివృద్ధి చేస్తా..

పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ

ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపించాలని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తానని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్ని కుట్రలు జరిగినా కాంగ్రెస్ జెండాను వదలని కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో కాక పోరాటం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ వచ్చాకనే కన్ను మూస్తానని కంకణం కట్టుకున్న వ్యక్తి కాకా అని అన్నారు. గోదావరి పక్కనే పారుతున్న ధర్మపురికి నీటి కటకట ఎందుకు ఎదుర్కొన్నారని ప్రజలు ఆలోచించాలన్నారు. 2009లో రామగుండం ఫర్టిలైజర్ బకాయిలు మాఫీ చేయించిన ఘనత వివేక్ వెంకటస్వామిదేనని తెలిపారు.



సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. గత ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు విచ్చలవిడిగా జరిగాయని ఆరోపించారు. కేసీఆర్ కుమారుడు కేటీఆర్ అవినీతికి పాల్పడ్డాడని, కుమార్తె కవిత తిహార్ జైలుకు వెళ్లిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో కనీసం పేదలకు ఇళ్లు ఇవ్వ లేక పోయారని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధిలో కేంద్ర సాయం శూన్యంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంథని ఎమ్మెల్యే, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పునుగోటి శ్రీనివాస్‌రావు, జిల్లా రారైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్య దర్శులు నూనె శ్రీనివాస్, మైలారపు రాంబాబు, నాయకులు దువ్వ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, ఎండీ బషీర్, మద్దుల గోపాల్,గిల్లు శ్రీనివాస్, గాజుల విజయ్, మేకల సంతోష్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



వేదికపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు, నాయకులు

పీవోలు, ఏపీవోలు రెండు శిక్షణలు పొందాలి

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సహాయ అధికారి



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ దివాకర

ధర్మపురి, మే 3: పీవోలు, ఏపీవోలు రెండు విడతలు శిక్షణలు తప్పక పొందాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సహాయ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల ధర్మపురి నియోజకర్గ సంబంధించిన పీవోలు, ఏపీవోలకు శుక్రవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోలింగ్ సిబ్బంది అప్పగించిన విధులు సక్రమంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ స్టేషన్‌ల వద్ద లోపల, బయట కావాల్సిన వసతులు ఏర్పాట్లు సక్రమంగా చేపట్టాలని ఆయన తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి ఎలా రిసీవ్ చేసుకోవాలనేది ఆయన సమూలంగా వివరించారు. అలాగే మాక్ పోలింగ్, నిజమైన పోలింగ్ ఎలా నిర్వహించాలనేది ఆయన తెలిపారు. శిక్షణలో ఎన్నికల చట్టాలు, కొత్తగా వచ్చిన నియమావళి, రూల్స్ గురించి తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ బ్యాలెట్ యూనిట్స్ ఏ విధంగా పని చేస్తాయో సక్రమంగా తెలుసుకోవాలని ఆయన అన్నారు. పీవో హ్యాండ్ బుక్‌లోని కొన్ని అంశాలు చదివి అర్థం చేసుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల తహసీల్దార్ కృష్ణచైతన్య, మాస్టర్ ట్రైనర్స్ పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

అడిషనల్ కలెక్టర్ రాంబాబు



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

జగిత్యాల రూరల్, మే 3 : వరిధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ పాక్స్ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయటంతో పాటుగా ట్యాబ్ ఎంట్రీని త్వరితగతిన పూర్తి చేయాలని కార్యదర్శి గాజంగి వేణు, సెంటర్ ఇన్‌చార్జి ప్రేంనాథ్‌ను ఆదేశించారు.

బ్యూటీషియన్ శిక్షణ సర్టిఫికెట్ల అందజేత

మల్యాల, మే 3: బ్యుటీషియన్ శిక్షణ పొందిన మహిళలకు మల్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందజేశారు. జేవీ కంప్యూటర్స్, టెక్నికల్ ఎడ్యూకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల 15 మందికి బ్యుటీషియన్ శిక్షణ ఇ చ్చారు. పంచాయతీ ఈవో శ్రీకాం త్, విజయ్‌కుమార్, తిరుపతి, ట్రైనర్ లావణ్య, సీఏ శైలజ, మ మత, మల్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను కాపాడటం ప్రతీ ఒక్కరి బాధ్యత

రాయికల్, మే 3: ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభంగా, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తున్న ప త్రికలను, పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయుల హక్కులను కాపాడటంక ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ అన్నారు. ప్రపంచ పత్రిక స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం గర్భిణులు, బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. పత్రికా విలేకరుల ఐక్యతకు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, నాగిరెడ్డి రఘుపతి, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, కార్యవర్గ సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్, మల్లేశం, వైద్యులు అందె ఉదయ్ కుమార్, సతీష్, ల్యాబ్ టెక్నీసియన్ సంతోష్, సభ్యులు పాల్గొన్నారు.

రాణిరుద్రమపై ఠాణాలో ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

మల్యాల, మే 3: మంత్రి పొన్నం ప్రభా కర్‌గౌడ్‌పై బీజేపీ నాయకురాలు రాణిరుద్ర మదేవి చేసిన తప్పుడు ఆరోపణలు వెనక్కి తీసుకోవాలంటూ మల్యాలలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని మంత్రికి క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశా రు. నేరెల్ల సతీస్‌రెడ్డి, కట్కం వినయ్, తిరుపతి, నక్క అనిల్, కోరెపు వెంకటేష్, హరినాథ్, కృష్ణరెడ్డి పాల్గొన్నారు.

కుక్కల బీభత్సం

రాయికల్, మే 3: రాయికల్ పట్టణంలో శుక్రవారం ఉదయం ఓ వీధి కుక్క బీభత్సం సృష్టించింది. పట్టణంలోని కేశవనగర్ కాలనీ మీదుగా వెళ్తున్న 11 మందిని రెండు గంటల సమయంలో కరిచి గాయపరిచింది. కాలనీకి చెందిన 11మందితో పాటు కొండాపూర్ గ్రామానికి చెందిన ఒకరు ఈ కుక్క దాడిలో గాయపడ్డారు. గాయపడినవారు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. పట్టణంలో వీధి కుక్కల ఆగడాలను ఆపాలని పలువురు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుంది

కోరుట్ల నియోజక వర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి, మే, 3 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని గోల్‌హనుమాన్ ఆలయం కాలనీల్లో ప్రచారం చేపట్టారు. పట్టణంలోని మసీదుల వద్ద కాంగ్రెస్ నాయకులు జీవన్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలను రాష్ట్ర ప్రజలు అబ్ధి పొందుతే ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేక అసత్య ఆరోపణలు చేస్తున్నరన్నారు. నిజామాబాద్ ఎంపీగా జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, అల్లూరి మహేందర్‌రెడ్డి, యామ రాజయ్య, అంజిరెడ్డి, జెట్టి లక్ష్మణ్, మార్గం గంగాధర్, రాజేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

కోరుట్ల : నిజామాబాదు ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని 15వ వార్డు కౌన్సిలర్ అడెపు కమల-మధు అన్నారు. శుక్ర వారం పట్టణంలోని 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దుతుగా ఎ న్నికల ప్రచారం వార్డు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి వార్డు కౌన్సిలర్ అడెపు కమ ల నిర్వహించారు.

మెట్‌పల్లి రూరల్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలను నేరవెచ్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆత్మకూర్, జగ్గసాగర్ గ్రామాల్లోని ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకోని, వాటిని పరిష్కారాన్నికి కృషి చేస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

కోరుట్ల రూరల్: నిజామాబాదు ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ పార్టీని బలపరుచాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అ న్నారు. శుక్రవారం మండలంలోని సర్పరాజుపూర్ గ్రామంలో జీవన్ రెడ్డికి మద్ద తుగా కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉపాధి హామీ కార్మికులను కలిసి జీవన్ రెడ్డికి మద్దతు పలుకాలని కోరారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు మద్దతు పలికి నిరుపేదలకు అన్యాం చేస్తున్నా డని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పీటీసీ సభ్యుడు తోట గంగాధర్ నా యకులు కొంతం రాజం, రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాయికల్: నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా కరీంనగర్ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డిని గెలిపించాలని మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని సింగర్రావుపేట, అల్లీపూర్, వీరాపూర్, ఒడ్డెలింగాపూర్‌లోని గౌడ సంఘం సభ్యులను కలిసి జీవన్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ రాయికల్ ఇన్‌చార్జి రవీందర్ రావు, మాజీ జడ్పీటీసీ రాజరెడ్డి, సాయి గౌడ్, లింగన్న గౌడ్, రామస్వామి గౌడ్ పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

వేములవాడ రూరల్, మే 3: వేములవాడ రూరల్ మండలం నాగాయపల్లికి చెందిన సూర హర్షవర్ధన్(6) శుక్రవారం మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. నాగాయపల్లికి చెందిన సూర రాధ, రాజేశం దంపతుల కుమారుడు హర్షవర్ధన్ శుక్రవారం ఉదయం రోడ్డు దాటుతున్నాడు. వేములవాడ నుంచి చందుర్తి వైపు వెళ్తున్న కోళ్ల వ్యాన్ ఢీకొంది. దీంతో బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. కుటుంబసభ్యులు వేములవాడ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సకోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై మారుతి తెలిపారు. బాలుడి మృతికి కారణమైన వాహన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు రూరల్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు.

మద్యం తరలిస్తున్న ఒకరిపై కేసు

సైదాపూర్, మే 3: సైదాపూర్ మండలంలో శుక్రవారం అక్రమంగా మద్యం తీసుకెళ్తున్న వ్యక్తిపై కేసు నమోదైనట్లు ఎస్సై ఆరోగ్యం తెలిపారు. ఘణపూర్ గ్రామానికి చెందిన తోడేటి అయిలయ్య అనే వ్యక్తి 3,300 రూపాయల విలువ గల మద్యాన్ని తీసుకెళ్తుండగా ప ట్టుకున్నామన్నారు. పట్టుబడిన మద్యాన్ని సీజ్ చేసి, అయిలయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రేపు నీట్ ప్రవేశ పరీక్ష

- హాజరుకానున్న 3,540 మంది విద్యార్థులు - కరీంనగర్‌లో ఐదు పరీక్షా కేంద్రాల ఏర్పాటు - ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

కరీంనగర్ టౌన్/తిమ్మాపూర్, మే 3: ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ వైద్యవిద్యలో 2024-25లో ప్రవేశాలకు ఆదివారం జాతీయ స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్న నీట్ అర్హత పరీక్షకు ఏర్పాట్లు పూర్తిచేశారు. నీట్ అర్హత పరీక్షకు సిటీ కో ఆర్డినేటర్‌గా జిల్లాలోని వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాల (సీబీఎస్ఈ) అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ టి లలితాకుమారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరీంనగర్‌లో నీట్ అర్హత పరీక్ష రాసేందుకు ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. వీటిలో మొత్తం 3,540 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని అన్నారు. కరీంనగర్‌లోని వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాల(సీబీఎస్ఈ) పరీక్ష కేంద్రంలో 828, వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో 792, ప్రభుత్వ మ హిళా డిగ్రీ కళాశాలలో 480, తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలోని పరీక్ష కేంద్రంలో 720, వాగేశ్వరి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ పరీక్ష కేంద్రంలో 720 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని చెప్పారు. ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు వారి వారి అడ్మిట్ కార్డులపై నిర్దేశించబడిన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులను ఉదయం 11 గంటల తరువాత పరీక్షా కేంద్రాలనికి అనుమతిస్తారని చెప్పారు. విద్యా ర్థులందరూ తప్పని సరిగా నిబంధనలు. పాటించాలని కోరారు. పరీక్ష ప్రారంభ సమయానికి ఒక్క నిమిషం ఆలస్యం అయినా విదార్థులను కేంద్రంలోకి అనుమతించరని అన్నారు. అభ్యర్థులు తమ వెంట పాస్‌పోర్ట్ సైజు ఫొటోను అతికించిన అడ్మిట్ కార్డు, ట్రాన్స్పరెంట్ వాటర్ బాటిల్, వ్యక్తిగత గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు, ఓటర్ ఐడీ , ఆధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌తప్పని సరి తెచ్చుకో వాలన్నారు. మోబైల్‌తో సహా ఏ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను, షూస్, మందమైన చెప్పుల వంటి వాటినే అనుమతించమని విద్యార్థులు సహకరించాలని కో ఆర్డినేటర్ లలితకుమారి కోరారు.

విద్యుత్ భద్రత వారోత్సవాలు ప్రారంభం

గణేశ్‌నగర్, మే 3: ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయ సమావేశ మందిరంలో కరీంనగర్ రూరల్ డివిజన్, కరీంనగర్ టౌన్ డివిజన్లలో సిబ్బందికి భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ భద్రత వారోత్సవాలు ప్రతి ఏడాదికి ఒక్కసారి వారం రోజులు జరుగుతాయని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని రకాల భద్రతలు ప్రమాణాలు ఈ కార్యక్రమాల్లో ఉంటాయని అన్నారు. అదేవిధంగా క్షేత్రస్థాయి సిబ్బంది ఎల్‌సీ తీసుకున్నప్పుడు కచ్చితంగా ఎర్త్ రాడు, టెస్టర్‌తో చెక్ చేయాలన్నారు. అనంతరం పోలు ఎక్కి తమ పనిని పూర్తి చేయాలన్నారు. ఈ భద్రత తప్పనిసరిగా విద్యుత్ సిబ్బంది పాటించాలని సూచించారు. విద్యుత్ కళాకారులు ఒక విద్యుత్ ప్రమాదం జరిగితే ఎలా ఉంటుందో ఆ సంఘటనను ఒక నాటిక ద్వారా ప్రదర్శించి చూపారు. కార్యక్రమంలో డీఈలు విజయేందర్ రెడ్డి, తిరుపతి, నరేందర్, సుధీర్ కుమార్, సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో వరి, ఈత చెట్లు దగ్ధం



జగ్గసాగర్‌లో కాలుతున్న వరి పంట

మెట్‌పల్లి రూరల్, మే 3: మండలంలోని జగ్గసాగర్ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు ఏడు ఎకరాల వరి పంట, 100 ఈత చెట్లు శుక్రవారం దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన వేగంటి శ్రీనివాస్‌గౌడ్ అను రైతుకు సంబంధించిన వరి పొలంలో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. అదే సమయంలో పక్క పొలం రైతు గమనించి శ్రీనివాస్‌గౌడ్‌కు తెలుపగా వెంటనే గ్రామస్థులు అక్కడి చేరుకోని అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. దీనికి తోడు గాలి వీయడంతో మంటలు పక్కన ఉన్న ఈతవనానికి వ్యాపించాయి. ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని సుమారు రెండు గంటలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో వేగంటి శ్రీనివాస్‌గౌడ్ సంబంధించిన ఏడు ఎకరాలు, గీతకార్మికులకు సంబంధించిన 100 ఈత చెట్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు.రూ. 4లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

పూడూర్ శివారులో అగ్ని ప్రమాదం

కొడిమ్యాల, మే 3: మండలంలోని దొంగలమర్రి పూడూర్ గ్రామాల శివారులో శుక్రవారం మధ్యాహ్నం వరి కోసిన పొలాల్లో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. దీంతో వరి కోసిన పొలాల్లో గడ్డి కాలిపోయింది. ఈ మంటలతో పక్కనె ఉన్న మామిడి చెట్లు పాక్షికంగా కాలిపోయినట్లు బాధిత రైతు వెల్మల రాంరెడ్డి తెలిపారు. సుమారు 20 ఎకరాలలో కోసిన గడ్డి కాలిపోయినట్లు పలువురు రైతులు తెలిపారు. మోటార్ల చుట్టు ఉన్న పీవీసీ పైపులు, కేబుళ్ళు, కాలిపోయాయి.

గంజాయి కలిగి ఉన్న ఇద్దరి అరెస్టు

చిగురుమామిడి, మే 3: మండలంలోని ఇందుర్తిలో శుక్రవారం గంజాయితో ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై బండి రాజేశ్ తెలిపారు. ఇందుర్తి గ్రామానికి చేందిన షేక్ అజీమ్, చిగురుమామిడి గ్రామానికి చేందిన గందె అజయ్‌కుమార్ వద్ద గంజాయి ఉందన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా పట్టుబడిందని చెప్పారు. దీంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

తనిఖీల్లో నగదు పట్టివేత

ఇల్లందకుంట, మే 3: మండలంలోని సిరిసేడు గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఎలాంటి పత్రాలు లేని రూ. 5.80లక్షల నగదు పట్టుకున్నట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు. శుక్రవారం చెక్ పోస్టు వద్ద ఏసీపీ శ్రీనివాస్‌జీ, సీఐ కిశోర్, ఎస్సై రాజకుమార్‌ల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామానికి చెందిన మీసాల రవి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తుండగా పోలీసులు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సదరు వ్యక్తి వద్ద ఎలాంటి పత్రాలు లేకుండా రూ. 5లక్షలు దొరికాయి. అదేవిధంగా మొగుళ్లపల్లి మండలం గుండ్లకర్తి గ్రామానికి చెందిన లింగంపల్లి ప్రతాప్ ద్విచక్ర వాహనంపై ఎటువంటి ఆధారాలు లేకుండా రూ. 80వేల నగదు తీసుకెళ్తున్నాడు. తనిఖీ చేసిన పోలీసులు రూ. 80వేల నగదును సీజ్ చేశారు. ఇట్టి నగదును జిల్లా అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. అనంతరం ఏసీపీ శ్రీనివాస్‌జీ మాట్లాడుతూ రాజకీయ నాయకులు, ప్రజలెవరైనా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నగదు తీసుకెళ్లే వారు సరైన పత్రాలతో తీసుకెళ్లాల సూచించారు.

- నగదు తరలింపునకు ఆధారాలు తప్పనిసరి

మెట్‌పల్లి, మే 3: లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా నగదు తరలింపునకు తప్పని సరిగా ఆధారాలు వెంటా ఉంచుకోవాలని మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఎస్సై చిరంజీవి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలను చేపట్టారు. తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా దిచక్ర వాహనపై రూ. 1,50వేల నగదును తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. పట్టుకున్న వ్యక్తి నుంచి నగదును స్వాధీనం చేసుకోని ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌కు అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా వ్యాపారరీత్యా లేదా ఆసపత్రి, ఏదైనా అత్యవసర పరిస్థితిల్లో రూ. 50వేలకు పైగా డబ్బులు తరలిస్తే తప్పనిసరిగా ధృవీకరణ పత్రాలు, రశీదులు, ఆధారలతో డబ్బును తరలించాలని సూచించారు.



ఇల్లందకుంటలో పట్టుబడిన నగదు

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి


శివప్రియ(ఫైల్)

తిమ్మాపూర్, మే 3: మండల పరిధిలో ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ ఫార్మ్.డి కోర్సు చదువుతున్న ఓ విద్యార్థిని శుక్రవారం ఉదయం హాస్టల్ మూడో అంతస్తుపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తీవ్రగాయాలైన ఆమెను ఆస్పత్రిలో చేర్పగా చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందింది. స్థానికులు, ఎల్ఎండీ ఎస్సై చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కి చెందిన మాస శివప్రియ(20) మండల కేంద్రంలోని ఓ కళాశాలలో ఫార్మ్.డి ద్వితీయ సంవత్సరం చదువుతోంది. సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నది. శుక్రవారం తెల్లవారు జమున 6 గంటల ప్రాంతములో శివప్రియ ఆమె ఉంటున్న హాస్టల్ భవనం మూడో అంతస్తు పై నుంచి దూకింది. పెద్దగా చప్పుడు రావడంతో చుట్టు పక్కల వాళ్లు అక్కడికి చేరుకున్నారు. దగ్గరికి వెళ్లి పరిశీలించగా శివప్రియ తలకు తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకుంది. వెంటనే కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం సాయంత్ర మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాగా శివప్రియ తల్లిదండ్రులకు ఏకైక సంతానం. తండ్రి కూడా గతంలోనే మృతి చెందాడు. తల్లి లక్ష్మి బెల్లంపల్లిలో నర్స్‌గా పని చేస్తూ కూతురిని చదివిస్తోంది. ప్రస్తుతం శివప్రియకు మిడ్ పరీక్షలు అవుతున్నాయి. గురువారం కూడా ఆమె పరీక్షకు హాజరు కాలేదని చెబుతున్నారు. శుక్రవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఫస్ట్‌ఇయర్‌లో ఒక్క సబ్జెక్టులో ఫెయిల్ అయినట్లు సమాచా రం. కాగా ఆమె ఆత్మహత్యకు కారణం తెలియరాలేదు. కాగా శివప్రియ తల్లి లక్ష్మి మాత్రం తమ కూతురికి పరీక్షలు అంటే భయమని, బాగా రాస్తానో లేదో అన్న భయంతోనే ఆత్మహ త్యకు పాల్పడిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చేరాలు తెలిపారు.

అత్త అంత్యక్రియలకు వెళ్తుండగా ప్రమాదంలో కోడలు మృతి

- ఒకే రోజు ఇద్దరి మృతితో కుటుంబంలో విషాదం


రమ మృతదేహం

సైదాపూర్, మే 3: అత్త అంత్యక్రియలకు వెళ్తున్న కోడలు శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఒకేరోజు అత్త, కోడలు మృతి చెందడంతో కుటుం బంలో విషాదం నెలకొంది. దాంతో బంధువులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం హుజూరాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గరిగే రమ (54)కు ఆమె అత్త మృతి చెందిదని సమాచారం అందింది. దీంతో రమ తన కుమారుడు శివకృష్ణతో ద్విచక్ర వాహనం(టీఎస్02ఈవీ2974)పై హుజూరాబాద్ నుంచి సైదాపూర్ మండలంలోని రాములపల్లి గ్రామంలో అత్త లింగమ్మ అంత్యక్రి యలకు వెళ్తోంది. ఈ క్రమంలో ఎలబోతారం గ్రామంలోని అంబేద్కర్ భవనం వద్ద ఒక్కసారిగా కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు అదుపు తప్పి పడిపోయారు. రమ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కొడుకు శివకృష్ణ 108వాహనానికి సమాచారం అందించగా హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో రమ మృతి చెందింది. ఒకేరోజు అత్త, కోడలు మృతి చెందడంతో కుటుంబలో విషాదం అలుముకుంది. రమ భర్త గరిగే చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆరోగ్యం తెలిపారు.

వడదెబ్బతో ఇద్దరి మృతి

చందుర్తి మే 3: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వడదెబ్బతో ఇద్దరు మృతి చెందారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి మొగ్గవ్వ (59) అనే వ్యవసాయ కూలీ శుక్రవారం వడదెబ్బతో మృతి చెందింది. మొగ్గవ్వ రెండు రోజుల క్రితం వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి సాయంత్రానికి ఇంటికి వచ్చింది. గురువారం అస్వస్థతకు గురై వాంతులు వీరేచనాలు చేసుకుంది. శుక్రవారం ఉదయం ఇంట్లోనే మృతి చెందింది.

● పెద్దపల్లి జిల్లాలో రైతు మృతి

ఓదెల : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని జీలకుంటలో గురువారం రాత్రి వడదెబ్బతో గాండ్ల లింగయ్య(70) అనే రైతు మృతిచెందాడు. ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి చేరుకోగా, సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఆసుపత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు సిద్ధమవుతుండగా రాత్రి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

పెద్దపల్లి రూరల్, మే 3: మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన ఉప్పు నవీన్ (29) మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు , పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాఘవపూర్ గ్రామానికి చెందిన ఉప్పు నవీన్ మేషన్ పని చేస్తుండేవాడు. గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై పనికి వెళ్లకపోగా గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి పెద్దపల్లి ఆసుపత్రికి తీసుకురాగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి భార్య అర్చన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్‌నగర్ ఎస్సై స్వామి తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఎక్సైజ్ ఎస్సై మృతి


కాశీప్రసాద్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, మే 3: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన ఎస్సై సాదుల కాశీప్రసాద్ (61) తను అద్దెకు ఉంటున్న గదిలో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని స్థానికులు, ఎక్సైజ్ అధికారులు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన కాశీప్రసాద్ మూడు నెలల కిందట బదిలీపై ఎల్లారెడ్డిపేట అబ్కారీ స్టేషన్‌కు వచ్చారు. మండల కేంద్రంలోని ఓ గదిని అద్దెకు తీసుకొని ఒక్కరే నివసిస్తూ విధులు నిర్వహించేవారు. రోజులాగే గురువారం విధులకు హాజరైన కాశీప్రసాద్ సాయంత్రం గదికి చేరుకున్నారు. శుక్రవారం ఉదయం తలుపులు కొద్దిగా తెరిచి ఉండడంతో అనుమానం వచ్చిన చుట్టుపక్కల వారు వెళ్లి చూశారు. కాశీప్రసాద్ బల్లపై చనిపోయి కనిపించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహంపై ప్యాంటు లేక పోవడం, ఖాళీ మద్యం సీసా, థమ్స్ అప్ బాటిల్ పడి ఉండడంతో పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటకు చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి మొదట అనుమానాలు వ్యక్తం చేశారు. అనంతరం గుండెపోటుతో చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. మృతుడి భార్య సావిత్రి 18 రోజుల కిందట మృతి చెందింది. అయినా కాశీప్రసాద్ ఇంటికి వెళ్లలేదు. ఆయన మరో ఆరు నెలల్లో పదవీ విరమణ చేయనున్నారని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. కాశీప్రసాద్ మృతిపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని స్థానిక పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కుటుంబసభ్యులు స్వగ్రామామైన కొత్తగూడెంకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యాపారి దుర్మరణం

- మరో వ్యక్తికి తీవ్ర గాయాలు


బండారి శేఖర్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, మే 3: రహదారులపై ఆరబోయిన ధాన్యం కుప్పలు ప్రాణాలను తీస్తున్నాయి. ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామ శివారులోని రోడ్డుకు ఇరు వైపుల ధాన్యం రాసులు ఉండడంతో రెండు బైక్‌లు ఎదురెదురుగా శుక్రవారం రాత్రి ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కట్టెకోత మిషన్ నిర్వాహకుడు, కర్ర వ్యాపారి బండారి శేఖర్(48) అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట వాసి స్వామి తీవ్ర గాయాలకు గురయ్యాడు. ప్రత్యక్ష సాక్షులు, స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కట్టెకోత మిషన్ నిర్వాహకుడు, కర్ర వ్యాపారి బండారి శేఖర్ వ్యకిగత పనుల నిమిత్తం తన ద్విచక్రవాహనంపై బండలింగంపల్లికి బయలుదేరాడు. తిరుగు ప్రయాణంలో గ్రామ శివారులోని సాయిబాబా ఆలయం సమీపంలో రోడ్డుకిరువైపుల ధాన్యం కుప్పలు ఉండడం వల్ల ఎదురుగా వస్తున్న మల్లారెడ్డిపేట వాసి స్వామి వాహనాలు అతి వేగంగా ఢీకొన్నాయి. దాంతో శేఖర్ తలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్వామి కాలు విరిగిపోయింది. ఆయనను మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ముస్తాబాద్ ఎంపీపీ శరత్‌రావు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని తరలించేందుకు చర్యలు చేపట్టారు. మృతుడికి భార్య లత, ఇద్దరు కొడుకులు అభినయ్, అఖిలేష్‌లు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

దశాబ్దాలుగా ఒకే చోట!

- దేవాదాయ శాఖలో ఏళ్లుగా బదిలీలు నో
- రాజకీయ జోక్యమే కారణం
- ఉద్యోగులపై అవినీతి ఆరోపణలు
- కొండగట్టునూ వదలని ఉద్యోగులు
- బదిలీ అయినా మళ్లీ ఇక్కడికే రాక

మల్యాల, మే 3: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలోని ఉద్యోగులు దశాబ్దాలుగా ఇక్కడే తిష్ట వేశారు. దేవాదాయశాఖ నిబంధనలు పట్టిని ఉన్నతాధికారులు కూడా ఇక్కడి బదిలీల వ్యవహారంపై పట్టించుకోవడం లేదు. రాజకీయ నాయకుల జోక్యం మితిమీరడంతో ఉద్యోగులు తమ సీటు కదలకుండా పావులు కదుపుతున్నారు. దీంతో ఏళ్లుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ శాసిస్తున్నారు. కొందరు అధికారులపైన అవినీతి అక్రమాల ఆరోపణలు ఇటీవల పెరిగిపోయయాయి. కొందరైతే బదిలీ అయినా, శాఖ పరమైన చర్యలకు గురి అయి వెళ్లినప్పటికీ మళ్లీ పైరవీలతో మళ్లీ తమ చోటుకే రావడం గమనార్హం. ఇలా ఆరోపణలు ఎదుర్కొంటూ వెళ్లిన ఉద్యోగులకు రాజకీయ అండదండలు ఉండడం, ఎండోమెంట్ అధికారులు కొందరు మద్దతు పలకుతుండడంతో సంబంధిత దేవాదాయ, దర్మాదాయశాఖ అధికారులు నిమ్మకునీరెత్తరనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణలోని దాదాపు అన్ని ప్రముఖ ఆలయాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నట్లు ఆ శాఖ అధికారులే బాహాటంగా పేర్కొంటున్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో గల ఈ దేవస్థానంలో 20 మంది వరకు దేవస్థానం ఉద్యోగులు ఉన్నారు. ఇందులో ఈవో, ఏఈవో, పర్యవేక్షకులు, అసిస్టెంట్ ఇంజనీర్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు ఉన్నారు. వీరికి అదనంగా మరో ఇరవై మందికి పైగా అవుట్‌సోర్సింగ్, దినసరి వేతనాల సిబ్బంది ఉన్నారు. అయితే ఈవోల బదిలీలు తరచూ జరుగుతుండగా ఆ స్థాయి కింది అధికారులకు మాత్రం బదిలీలు లేకపోవడం పరిపాలన పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

● ఏళ్లుగా తిష్ట..

దశాబ్దాల తరబడి ఒకే చోట విధులు నిర్వహిస్తుండడంతో అధికారుల్లో జవాబుదారితనం లోపించడంతో పాటు అవినీతీ, అక్రమాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో విధులు నిర్వహించే ఉద్యోగులు దేవస్థానం వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకొని అక్రమాలకు తెరతెలుపుతున్నారని, కొన్ని సందర్భాల్లో తమ రాజకీయ నాయకుల పేరు చెప్పి ఉన్నతాధికారులను కూడా బెదిరింపులకు పాల్పడిన సందర్భాలు ఉన్నట్లు దేవాదాయ శాఖకు చెందిన కొందరు సిబ్బంది చెబుతున్నారు. ప్రభుత్వ శాఖలలో పని చేసే ఉద్యోగులకు ఐదేళ్లకోసారి బదిలీలు ఉంటుండగా దేవాదాయ శాఖలోనూ ఉంటాయి. అయితే ఇక్కడ ఏళ్లుగా బదిలీల ప్రక్రియను ఆశాఖ ఉన్నతాధికారులు ముట్టుకోకపోవడం రాజకీయ నేతల జోక్యమే కారణమని తెలుస్తోంది. దీంతో ఏళ్ల తరబడి ఒకే చోట పని చేస్తుండడం, దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల పట్టింపులేని వైనంతో ఆ శాఖకు మచ్చ వస్తుందనే అపవాదు ఉంది. ఇందులో భాగంగా ఇటీవల కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో వెలుగులోకి వచ్చిన అక్రమాల బాగోతమే నిదర్శనంగా నిలుస్తుంది. కొమురవెల్లి నుంచి డిప్యూటేషన్‌పై 14 ఏళ్ల క్రితం ఇక్కడకు వచ్చిన సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసాచారీ రూ.50లక్షలకు పైగా సొంతానికి వాడుకున్నట్లు తేలడం, ఎండోమెంట్ ఏడీసీ మరిన్ని ఫైళ్ల పరిశీలన చేపట్టడంతో ఇటీవలే సస్పెండ్‌కు గురయ్యారు. ఇదే వ్యవహారంలో నిర్లక్ష్యం వహించినందుకు ఈవో వెంకటేష్‌పై కూడా సస్పెన్షన్ వేటు పడింది. ఏఈవో బుద్ది శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీనివాస్‌శర్మ, సునీల్‌కుమార్‌లకు కూడా ఇటీవల మెమోలు అందించారు. వారిపై కూడా త్వరలోనే చర్యలు ఉంటాయని భావిస్తు న్నారు. గతంలోనూ మరి కొందరు అధికారులపై కూడా డబ్బుల దుర్వినియోగం ఆరోపణలు రాగ కొంత మేర చెల్లించిన అధికారులు మరిన్ని చెల్లించాల్సి ఉంది.


కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం

● విజిలెన్స్ నివేదికతో..

గత పది సంవత్సరాల క్రితం కొండగట్టు దేవస్థానం పరిధిలో విజిలెన్స్ అధికారులు తనఖీలు చేపట్టి కొందరు అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు నవేదిక ఇచ్చారు. రాజకీయ నేతల ప్రోద్బలంతో నివేధికను పక్కన పెట్టిన ఉన్నతాధికారులు రెండేళ్ల క్రితం ముగ్గురు అధికారులను బదిలీ చేశారు. ఏళ్లుగా పని చేస్తున్న ఏఈవో బుద్ది శ్రీనవాస్‌ను హైదరాబాద్‌లోని గణేష్ ఆలయం, పర్యవేక్షకులు శ్రీనివాస్‌శర్మను కొమరవెల్లి, రాజేశ్వర్‌రావును వేములవాడకు బదిలీ చేయగా కొన్నాళ్ల తరువాత మళ్లీ వారంత ఇక్కడే రావడం గమనార్హం. కాగ ఇటీవల గత ఫిబ్రవరిలో మళ్లీ ఏఈవో బుద్ది శ్రీనివాస్ కొమురవెల్లికి బదిలీ అయ్యారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తమ శాఖలోని సిబ్బంది బదిలీలపై దృష్టి పెట్టాల్సి ఉంది.

కమిషనర్ స్థాయిలో నిర్ణయం తీసుకుంటారు..

ఉద్యోగులు బదిలీల అంశం దేవాదాయ కమిషనర్ స్థాయిలో ఉంటుంది. కమిషనర్ బదిలీల ప్రక్రియ చేపడుతారు. బదిలీలకు సంబందించి తమకు ఎలాంటి సంబంధం ఉండదు. దశాబ్దాల తరబడి ఒకే చోట విధులు నిర్వహించే ఉద్యోగులపై దేవాదాయశాఖే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. త్వరలోనే ఎండోమెంట్‌లో బదిలీలు ఉంటాయనే ప్రచారం జరుగుతుంది.

- చంద్రశేఖర్, ఈవో, అసిస్టెంట్ కమిషనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా

వరికి మద్దతు ధర పెంచి బోనస్ ఇవ్వాలి

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె విశ్వనాథ్

కరీంనగర్ రూరల్, మే 3: రైతులు పండించిన వరికి మద్దతు ధర పెంచి బోనస్ ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయమార్కెట్‌లో రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్వింటాల్ ధాన్యానికి 3,500 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500రూపాయల బోనస్, రైతు రుణమాఫీ, రైతు బీమా, సబ్సిడీ ఎరువులు రైతు కూలీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో రైతులు ఇబ్బంది కలగకుండా తాగు నీరు, బాత్ రూములు, విశ్రాంతి గదులు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులకు నష్టం చేసే రైస్ మిల్లర్ల యజమానులపై దళారులపై సంబంధిత అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పకృతి బీభత్సం మూలంగా సెంటర్లో ధాన్యానికి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుని నష్టం వాటిల్లితే ప్రభుత్వమే భరించాలని, గత ప్రభుత్వం మాదిరిగా తేమ మట్టి రాళ్లు, తాలు పేరు మీద తరుగు తీయకుండా కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయా లని, రాష్ట్ర, కేంద్ర పరభుత్వాలు రైతులకు ఇచ్చిన ఉచిత హామీల పై ఆధారపడకుండా రైతుల సమస్యలపై పోరాటాలు నిర్వహించి రైతు సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు రత్నం రమేష్, బాబు, సంతోష్, దుర్గన్న, రాజేందర్, మల్లవ్వ, సుగుణ, బుచ్చన్న పాల్గొన్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా

మానకొండూర్, మే 3: మండలంలోని ముంజంపల్లి గ్రామంలోని కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి జాలగుట్ట వద్ద లారీ, కారు ఢీ కొన్న ప్రమాదంలో అదుపుతప్పి లారీ బోల్తాపడింది. వరంగల్‌కు చెందిన ఓ కుటుంబం వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ఆరుగురు కారులో శుక్రవారం వరంగల్‌కు బయలుదేరారు. మండలంలోని జాలగుట్ట వద్దకు రాగానే వరంగల్ నుంచి కరీంనగర్‌కు కొబ్బరికాయల లోడ్‌తో వెళుతున్న లారీ, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. వేగానికి అదుపుతప్పి లారీ బోల్తా పండింది. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి, లారీలో ఉన్న ఇద్దరికి ఎలాంటి గాయాలు కాలేదు.


పీఆర్‌సీ కమిషన్ చైర్మెన్‌తో మాట్లాడుతున్న నాయకులు

పీఆర్‌సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

సుభాష్‌నగర్, మే 3: నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు పీఆర్‌సి కమిషన్‌ను కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో పీఆర్‌సీ కమిటీ చైర్మన్ శివశంకర్‌ను కలిసి ఫిట్‌మెంట్‌తోపాటు, జీతభత్యాలు, ఇతర అలవెన్స్ గురించి కమిషన్‌తో చర్చించారు. కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి జ్ఞానేశ్వర్, ప్రధానకార్యదర్శి కె గంగాధర్, జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, ప్రధాన కార్యదర్శి దూల్గుంటి నర్సింహరెడ్డి, నగర అధ్యక్షుడు పి శ్రీనివాస్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్లను సన్మానించిన టీఎన్‌జీవో సంఘం

సుభాష్‌నగర్, మే 3: జిల్లా టీఎన్‌జీవో సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లను ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక టీఎన్‌జీవో భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మారెళ్ళ శ్రీధర్, సంఘ కిషోర్‌తోపాటు గతంలో పదవీ విరమణ పొందిన జవాన్లు సుధాకర్, మల్లేశం, సాగర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి సంగెం లక్ష్మణ రావు, కోశాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, మహిళ జేఏసీ చైర్మెన్ ఇరుమల్ల శారద, శైలజ, రవీందర్‌రెడ్డి, రమేశ్, నగేశ్, పోలు కిషన్, ప్రసాద్‌రెడ్డి, అజ్గర్ అలి, కామ సతీష్, గూడ ప్రభాకర్‌రెడ్డి, సేవియా నాయక్, రాజేశ్వరరావు, బోనాల రవి, నారాయణ, నర్సయ్య, కమలాకర్ పాల్గొన్నారు.


ఆర్మీ జవాన్లను సన్మానిస్తున్న టీఎన్‌జీవో నాయకులు

అంజన్న హుండీల ఆదాయం రూ.88లక్షలు


హుండీల సొమ్ము లెక్కిస్తున్న సిబ్బంది

మల్యాల, మే 3: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం హుండీల ఆదాయాన్ని అధికారులు శుక్రవారం లెక్కింపు చేపట్టారు. 36 రోజులకు గాను ఈ హుండీల ద్వారా రూ.88,03,608 నగదు దేవస్థానంకు సమకూరింది. నగదుతో పాటు 41 గ్రాముల మిశ్రమ బంగారం, 2.510కిలోల మిశ్రమ వెండి, 27 విదేశి కరెన్సీ లభించినట్లు ఈఓ చంద్రశేఖర్ తెలిపారు. వరంగల్ దేవాదాయ శాఖ డీసీ ఎస్.కవిత, ఏఈవో వైరాగ్యం అంజయ్య, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్‌శర్మ, సునీల్, చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది, ఏఎస్సైలు చిలుక శ్రీనివాస్, శ్రీలలిత సేవా ట్రస్ట్ సేవకులు, ట్రస్ట్ నిర్వహకులు విశ్వనాథుల రమేష్ లెక్కింపులో పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు


హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

ఇల్లందకుంట, మే 3: ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలోని హుండీ ఆదాయం శుక్రవారం దేవాదాయ, ధర్మదాయ శాఖ పరిశీలకులు సత్యనారాయణ, ఈవో కందుల సుధాకర్ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్బంగా హుండీ ఆదా యం రూ. 17,75,592, వెండీ 450 గ్రాములు, బంగారం 13గ్రాములు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకుడు శేషం రామాచార్యులు, అర్చకులు శేషం వంశీధరాచార్యులు, సిబ్బంది రాజయ్య, మోహన్, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

అదుపు తప్పి రోడ్డు పక్క దిమ్మను ఢీకొన్న కారు

సుల్తానాబాద్, మే 3: సుల్తానాబాద్ శివారులో రాజీవ్ రహదారి నుంచి వెలుతున్న ఓ కారు అదుపు తప్పి రోడ్డు పక్క నున్న దిమ్మను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసం కాగా కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. గంగాధర మండలం ఉప్పరమల్యాల కు చెందిన ఆంజనేయులు తన భార్య, మూడేళ్ల కూతురు త కలిసి అత్తగారిల్లు మంచిర్యాల కు కారులో వెళుతున్నారు. సుల్తానాబాద్ దాటిన తర్వాత ఒక ప్రైవేట్ స్కూల్ సమీపంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్క ఉన్న దిమ్మను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి.

రూ. 80 లక్షల ఆభరణాలు స్వాధీనం

జ్యోతినగర్, మే 3: రామగుండం కమిషనరేట్ పరిధిలోని ఎన్‌టీపీసీ పోలీసులు శుక్రవారం 81 లక్షల విలువైన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్‌టీపీసీ చౌరస్తా వద్ద ఎస్సై ఉదయ్ కిరణ్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తున్నారు. ఈక్రమంలో మంచిర్యాల వైపు వెళ్తున్న కరీంనగర్‌కు చెందిన కొత్తకొండ నవీన్ బొలెరో వాహనంలో 1042.37 గ్రాముల బంగారు ఆభరణాలు, 6,731.29 గ్రాముల వెండి ఆభరణాలను గుర్తించారు. వీటి విలువ 81,02,691 ఉంటుందని పోలీసులు తెలిపారు. సరైన ధృవీకరణ పత్రాలు లేపోవడంతో పోలీసులు ఎఫ్ఎస్‌టీ బృందానికి సమాచారం ఇచ్చారు.

గ్రానైట్ క్వారీలో ప్రమాదం.. యువకుడి మృతి

మల్యాల, మే 3: మండలంలోని మ్యాడంపల్లి శివారులో గల హీరా క్వారీలో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై అబ్దుల్‌రహీం తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం కొండ గడప గ్రామానికి చెందిన ఆలకుంట ఉపేందర్(30) అనే వ్యక్తి క్వారీలో బండలకు రంధ్రాలు వేసే కాంట్రాక్టు తీసుకున్నాడు. శుక్రవారం కాంప్రెషర్ ట్రాక్టర్‌తో రంధ్రాలు వేసేందుకు గాను రాడ్‌కు సాన పడుతుండగా ప్రమాదవశత్తూ కంప్రెషర్ చక్రం విరిగి ఉపేందర్ ఛాతీకి తగిలింది. దీంతో తీవ్ర గాయాల పాలు అయిన ఆయనను జగిత్యాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య శైలజ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పాలకులపై నిరంతరం ఉద్యమించాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



ఏఐవైఎఫ్ జెండా ఆవిష్కరిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

భగత్‌నగర్, మే 3: నిరుద్యోగులకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేని పాలకులపై నిరంతరం ఉద్యమించాలని సీపీఐ జాతీయ కార్య వర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏఐ వైఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకుని యువతీ, యువకులు నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, మందపవన్, కసిరెడ్డి మణికంఠరెడ్డి, కొయ్యడ సృజన్‌కుమార్, బోయిని అశోక్, పైడిపల్లి రాజు, బోనగిరి మహేందర్; బ్రామాండ్లపల్లి యుగేంధర్, చెంచల మురళి, న్యాలపట్ల రాజు, బూడిద సదాశివ్, మామిడిపల్లి హేమంత్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ఈడీ, ఆర్ఎం పరామర్శ

కరీంనగర్ రూరల్, మే 3: మండల పరిధిలోని నగునూరు ప్రతిమ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ అనంతరం చికిత్స పొందుతున్న హెల్పర్ శ్రీనివాస్, డ్రైవర్ యూసూఫ్‌తోపాటు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మరో నలుగురు ఆర్టీసీ ఉద్యోగులను ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి వినోద్‌కుమార్, రీజినల్ మేనేజర్ సుచరిత పరామర్శించి, ఆసుపత్రిలో ఉద్యోగులకు అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు గత ఏప్రిల్ 18 నుంచి రీజియన్ పరిధిలోని అన్ని డిపోలు, రీజినల్ ఆసుపత్రిలో హైదరాబాద్‌కు చెందిన కాల్‌హెల్త్ సంస్థ గ్రాండ్ హెల్త్ చాలెంజ్ 2.0 పేరుతో నిర్వహించిన వైద్యశిబిరంలో ఉద్యోగులు, కార్మికులందరికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్బంగా హెల్పర్ శ్రీనివాస్, డ్రైవర్ యూసూఫ్‌కు పరీక్షల్లో గుండెలోని మూడు వాల్స్ పూర్తిగా బ్లాక్ అయినట్లు గుర్తించిన వైద్యులు వెంటనే ఆపరేషన్ చేయించుకోవాలని వారికి సూచించారు. దీంతో ఆర్టీసీ రెఫరల్ ఆసుపత్రి ప్రతిమ వైద్యకళాశాల ఆసుపత్రిలో గుండెకు శస్త్ర చికిత్స చేసి అక్కడే చికిత్స అందిస్తున్నారు. వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహించడం వల్లనే వారిద్దరికి ప్రాణాపాయం తప్పిందని ఆర్టీసీ వర్గాలు చర్చించుకుంటున్నారు. ఈడీ, ఆర్ఎంలు ఆసుపత్రికి వెళ్ళి వారిని పరామర్శించి, మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు. ఉద్యోగులు, కార్మికులు, సిబ్బందిని అన్ని విధాలుగా ఆదుకుంటుందని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారి వెంట ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సెక్రెటరీ యాగేందర్‌రెడ్డి, కరీంనగర్ 1 డి పో హెల్త్ వలంటీర్ స్వామి ఉన్నారు.


ఆర్టీసీ ఉద్యోగులను పరామర్శిస్తున్న అధికారులు

కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం

ధర్మపురి, మే 3: ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దత్తుగా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారందరు గ్రామంలో ఇంటింటా తిరుగుతూ గత ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలిపారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షులు సొళ్ల భీమయ్య, ధర్మపురి మండల పరిషత్ ఉపాధ్యక్షులు గడ్డం మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఫులిశెట్టి మల్లేశం, గౌరెకాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు దండవేని గంగమల్లయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మొగిలి శేఖర్, గడ్డం బాలరాజు పాల్గొన్నారు.

గొమాసే శ్రీనివాస్‌కు మద్దతుగా..

ధర్మపురి, మే 3: ధర్మపురి మండలంలోని దొంతాపూర్ గ్రామంలో పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గొమాసే శ్రీనివాస్‌కు మద్దతుగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా తిరుగుచూ నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీని మరొక సారి గెలిపించాలని కోరారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గొమాసే శ్రీనివాస్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ధర్మపురి మండల అధ్యక్షులు సంగెపు గంగారం, సీనియర్ నాయకులు తిరుపతి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, వెంకటేష్, జితేందర్, ర్యాగల్ల స్వామి పాల్గొన్నారు.

'తాగునీటి సమస్యలు లేకుండా చూవాలి'

మెట్‌పల్లి రూరల్, మే 3: గ్రామాల్లో మంచి నీటి సమస్యలు ప్రజలకు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆత్మనగర్‌లోని నిర్మిస్తున్న పంచాయతీ భవన పనులు, నర్సరీ, కంపోస్టు షెడ్డు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిరికార్డులను పరిశీలించారు. గ్రామంలోని నీటి సమస్యలపై ఆరా తీసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శి నిజాముద్దీన్‌కు సూచించారు. గ్రామంలో నిర్వహించిన పనులపై కార్యదర్శిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో చేపట్టే హరితహారం కార్యక్రమానికి ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలన్నారు. గ్రామాల్లోని అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈయన వెంట ఏపీవో తిరుపతిరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో అన్ని వర్గాల అభివృద్ధి

కాంగ్రెస్ నియోజవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సంగ రావు

కోరుట్ల, మే 3 : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సిం రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రముఖ వ్యాపార వేత్త వేముల మాణిక్యం కుటుంబ సభ్యులతో పాటు కాలనీకి చెందిన వివిధ పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొంత రాజం, ఎల్లెటి మహిపాల్‌రెడ్డి, డాక్టర్ జేఎస్ వెంకట్, ఆడెపు మధులతో ఆపటు పలువురు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామనడం ఎన్నికల స్టంటే

● నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

మెట్‌పల్లి రూరల్, మే 3: లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రైతులను మభ్య పెట్టడానికి షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామని కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. శుక్రవారం మండలంలోని బండలింగాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు, కౌలుదారులకు ఇస్తానని చెప్పి మోసం చేసినోడు చెరుకు ఫ్యాక్టరీల తెరిపిస్తానంటూ మళ్లీ మోసం చేస్తాడు జర జాగ్రత్త అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశానికి ప్రమాదమని సూచించారు. మళ్లీ ప్రధానికి మోడీని గెలిపించుకోవడానికి కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, కొసగంటి మహేష్‌చారి, మంచాల శివ, జంగిటి శ్రీధర్, నాయకులు, ప్రజల పాల్గొన్నారు.

ఎంపీ అర్వింద్ చేసిన అభివృద్ధి శూన్యం

మల్లాపూర్, మే, 3 : నిజామాబాద్ ఎంపీగా ఉన్న ధర్మపురి అరవింద్ నియోజక వర్గంలో కనీసం రూ. 50లక్షల అభివృద్ధి పనులు చేపట్టలేదని మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా ఉన్న సమయంలో బాధనకుర్తి వంతేన, మామిడి మార్కెట్, జిల్లా కేంద్రంలో వ్యవసాయ కళాశాలతో పాటు చేసిన పలు అభివృద్ధి పనులను వివరించారు. జీవన్‌రెడ్డి మంత్రిగా ఉండి ఎలాంటి పనులు చేయలేదని మల్లాపూర్‌లోని కార్నర్ మీటింగ్‌లో అరవింద్ మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. సమావేశంలో పాల్గొన్న వారిలో నాయకులు పుండ్రా శ్రీనివా స్‌రెడ్డి, బండారి రమేష్, ఆనంద్‌గౌడ్, రాగవులు, రామలక్ష్మణ్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

మోదీ హయాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు

రాయికల్, మే 3: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి బోగ శ్రావణి అన్నారు. మండలంలోని వస్తాపూర్, కట్కాపూర్ గ్రామాల్లో శుక్రవారం నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అర్వింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు, ఎంపీటీసీ ఆకుల మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

మల్యాల, మే 3: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసా గుతున్నాయి. గత వారం రోజులుగా చేరికలు జోరుగా సాగుతు న్నాయి. శుక్రవారం మల్యాల సింగిల్‌విండో చైర్మన్ ముత్యాల రాంలిం గారెడ్డి, డైరెక్టర్లు కాటిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తాటిపాముల జగదీశ్వర్ కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పారు. ఇదివరకే బీఆర్ఎస్‌కు చెందిన ఇన్‌చార్జి ఎంపీపీ పోతాని రవి, మండల రైతుబంధ కన్వీనర్ అల్లూరి రాజేశ్వరెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు మంద తిరుపతిగౌ డ్, కొక్కుల నాగభూషణం, మ్యాక లక్ష్మణ్ తదితరులు కాంగ్రెస్‌లో చేరగా తాజాగా కాగ మరిన్ని చేరికలు కూడా ఉంటాయని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.

మండలంలో హోం ఓటింగ్

కొడిమ్యాల, మే 3 : నడువలేని, వయస్సు మళ్లిన వృద్దులు, వికలాంగుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన హోం ఓటింగ్ శుక్రవారం మండలంలో సంబంధిత అధికారులు నిర్వహించారు. మండలంలో 12 డి ఫాం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిలో మొదటి రోజు 14 మంది హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నట్లు సంబంధిత అధికారుల ద్వారా తెలిసింది. హోం ఓటింగ్‌లో సంబంధిత అధికారులు సీఈవో లచ్చయ్య, ఏపీవో వీరేశం, ఎంవో నాగార్జున, పీసీ రాజు, సెక్టార్ ఆఫీసర్లు నర్సింగరాణి, రామారావు, జ్యోతి, మణిదీప్, రాజేష్‌ఖన్నా, బీఎల్‌వోలు విజయలక్ష్మి, సుజాత, రాజమణి, శ్రీలత పాల్గొన్నారు.

లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

ఎల్లారెడ్డిపేట, మే 3:: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిష్టంపల్లిలో నెలకొన్న లో ఓల్టేజీ సమస్యల పరిష్కారానికి సెస్ అధికారులు శుక్రవారం చర్యలు చేపట్టారు. గ్రామంలో కరెంటు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇటీవల మాజీ ఎంపీటీసీ బాలరాజుయాదవ్ సెస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సెస్ ఏఈ పృథ్వీదర్ ఆధ్వర్యంలోని సిబ్బంది గ్రామంలో క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించారు. ఉన్నతాధికారులకు నివేదికలను సమర్పిస్తామన్నారు. సెస్ సిబ్బంది తిరుపతి, లక్ష్మీరాజం, వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బాలరాజుయాదవ్ ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన

కోనరావుపేట, మే 3 : కోనరావుపేట మండలం కనగర్తిలో శుక్రవారం అధికారులు పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ ఎలా ఉంటుంది? ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీవో భాస్కర్, ఎంపీడీవో శశికళ, పీవో శ్రీనివాస్, ఏపీవో దేవరాజు, అంగన్‌వాడీ టీచర్లు మధుర, శోభ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభివృద్ధిని చూసి ఆదరించండి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల, మే 3 : బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఎంపీ ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకోవాలని, నిజామాబాదు ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని జాతీయ రహదారి, పట్టణంలోని వివిధ ప్రాంతాలలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్ల్ జిందం లక్ష్మీనారాయణ, సజ్జులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రోడ్డు మార్గంలో ఉన్న దుకాణ యజమానులతో పాటు వివిధ కాలనీలో ఉన్న కాలనీవాసులను కలిసి నిజామా బాదు ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసున్న బాజిరెడ్డ కారు గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎంతో కృషి చేసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పహీంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: రాష్ట్రంలోని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలకు లోక్‌సభ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మండలంలోని రామలచ్చక్కపేట, మెట్లచిట్టాపూర్, విట్టంపేట, సత్తక్కపల్లి, రాజేశ్వరరావుపేట గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటీ వెళ్లి ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ముఖ్య కార్యకర్తలతో సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్‌ను వదులుకొని తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందన్నారు. కొత్త పథకాలు ఇవ్వక పోగా కేసీఆర్ ఇచ్చినవి కొనసాగించ లేని అసమర్థ ప్ర భుత్వం కాంగ్రెస్ అని తీవ్రంగా విమర్శించారు. అనుభవం ఉన్న, ప్రజల మధ్య ఉండి సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే వ్యక్తి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచుల రాజారెడ్డి, శేఖర్‌రెడ్డి, నరేష్, తిరుపతిరెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, నాయకులు

●లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలిపించాలని 23వ వార్డు కౌన్సిలర్ ఓజ్జెల బుచ్చిరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేపట్టి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తు కేసీఆర్ అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ యువజన అధ్యక్షుడు ఓజ్జెల శ్రీనివాస్, నాయకులు లీడర్ సలీం, చరణ్‌తేజ, గంగాధర్, బాలకంఠం విజయ్, చందు, రవితేజ, సాయి పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు తోడు దొంగలు అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్ధతుగా జగిత్యాల పట్టణంలోని 23, 24, 25, 39 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈత వనం దగ్ధం

భీమారం, మే 3: మండలంలోని దేశాయిపేట గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు ఈత వనం దగ్ధమైంది. ఎండాకాలం కావడంతో ఎండ వేడికి ఈత వనం దగ్ధమైనట్లు గీత కార్మికులు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు 500 చెట్లు అగ్నికి ఆహుతయ్యాయని ప్రభుత్వం తమను ఆదుకోవాలని గీత కార్మికులు కోరారు.

ఎల్లమ్మ ఆలయంలో దొంగతనం

పట్టుకొని పోలీసులకు అప్పగించిన గ్రామస్థులు

భీమారం, మే 3: మండలంలోని దేశాయిపేటలోని ఎల్లమ్మ ఆలయంలో గురువారం రాత్రి దొంగతనం జరిగింది. అమ్మవారి బంగారు ఆభరణాలను దొంగతనానికి పాల్పడుతున్న దృశ్యాలు ఆలయంలో సీసీ కెమెరాకు చిక్కడంతో గ్రామస్థులు వెళ్లి చూడగా దొంగలు పరుగులు తీశారు. అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయగా గ్రామస్థులు వెంబడించి రంగాపూర్ వద్ద పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. దొంగలు కోరుట్లకు చెందిన వారిగా తెలిపారు.

వ్యవసాయ బావిలో పడి రైతు మృతి

గొల్లపల్లి, మే 3: మండల కేంద్రానికి చెందిన గడ్డం రాంరెడ్డి(61)అనే రైతు తన వ్యవసాయ బావిలో పడి శుక్రవారం మృతి చెందాడు. రాంరెడ్డి తన కరెంటు మోటార్‌ను పైకి తాడుతో లాగి కట్టడానికి ప్రయత్నిస్తూ ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సతీష్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీయించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పోలింగ్ సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించాలి

కోరుట్ల, మే 3 : జిలాలో పోలింగ్ సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించాలని కొరుతూ శుక్రవారం కోరుట్ల సహాయ ఎన్నికల అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారి ఆనంద్‌కుమార్‌కు తపస్ ఉపాధ్యాయ సంఘ నేతలు వినతి పత్రం అందించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బంది శిక్షణ తరగతులో భాగంగా మధ్యాహ్న భోజన సమయంలో ఆర్డీవో ఆనంద్‌కు తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడారు. ఎండ తాకిడి తట్టుకునే విధంగా ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో కూలర్లు ఏర్పాటు చేసి తగిన భోజనం, సౌకర్యాలను ఏర్పాటు చేయాలకోరారు. పోలింగ్ సమయంలో పెరిగినందున సిబ్బందికి ఒక రోజు అదనపు భత్యం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘ నేతలు మహేశ్వర శర్మ, కొలుముల శ్రీనివాస్, అనిల్, దాస్, మురళి, మల్లికార్జున్, రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

ఎల్లారెడ్డిపేట, మే 3: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ శివారులో గుట్టుగా విక్రయిస్తున్న 250 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు, సిరిసిల్ల పట్టణం శాంతినగర్‌కు చెందిన గూడూరి సాయికిరణ్‌ను అరెస్ట్ చేసినట్లు శుక్రవారం రాత్రి పోలీసులు తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన సాయికిరణ్ నారాయణపూర్‌లో గంజాయి అమ్ముతున్నాడనే సమాచారంతో గురువారం అక్కడకు చేరుకుని తనిఖీలు చేయగా యువకుడి వద్ద 250 గ్రాముల ఎండు గంజాయి లభించడంతో విచారించారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని వివరించారు.

జన జాతర సభకు భారీ బందోబస్తు

ట్రాఫిక్ ఆంక్షలతో వాహనాల దారి మళ్లింపు



రాజారాంపల్లి సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం

ఎండపల్లి, మే 3: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో నిర్వహించిన జన జాతర సభకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ నేతృత్వంలో పలువురు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో పాటు సుమారు 200 మంది పోలీసు కానిస్టేబుల్స్, హోం గార్డు, స్పెషల్ పార్టీ పోలీసులు, కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహించాయి. జన జాతర సభ జరిగిన మైదానంతో పాటు హెలిప్యాడ్, ఇతర ప్రాంతాల్లో పోలీసులు అడుగడుగున నిఘా ఉంచారు. పలు ప్రధాన కూడళ్లలో తనిఖీలు విస్తృతంగా తనిఖీలు చేశారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి సభ జరుగుతున్న ప్రాంతానికి వెళ్లే పలు రహదారులపై వాహన రాకపోకలకు పోలీసులు ఆంక్షలు విధించారు. అటు వైపుగా వాహనాలు వెళ్లకుండా ఇతర మార్గాల ద్వారా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకున్నారు.

●భారీగా తరలివచ్చిన జనం

వెల్గటూరు/ఎండపల్లి : జన జాతర సభకు భారీగా జనం తరలివచ్చారు. పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ, ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ల నేతృత్వంలో జన సమీకరణ జరిగింది. ధర్మపురి సెగ్మెంట్‌తో పాటు సమీపంలోని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు సీఎం రేవంత్‌రెడ్డి సభకు హాజరయ్యారు. ప్రత్యేక వాహనాలల్లో జనాన్ని సభ ప్రాంగాణానికి తరలించారు. వేల సంఖ్యలో హాజరైన జనానికి అవసరమైన మౌలిక సదుపాయాలను నిర్వాహకులు కల్పించారు. బస్సులు, కార్లు, జీపులు, ఆటోల్లో జనం తరలివచ్చారు.

●ఆలస్యంగా ప్రారంభమైన సభ...

జన జాతర బహిరంగ సభకు సీఎం సుమారు మూడు గంటల పాటు ఆలస్యంగా వచ్చారు. రాయ్‌బరేలిలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ నామినేషన్ సమర్పణ కార్యక్రమానికి హాజరుకావడానికి వెళ్లి రావడం వల్ల సీఎం ఆలస్యంగా వచ్చినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచే సభా స్థలికి జనం రాక ప్రారంభమైంది. సీఎం రేవంత్ రెడ్డి ఆలస్యంగా రావడం వల్ల మూడు గంటల పాటు జనం వేచిచూడాల్సి వచ్చింది.

● సీఎంకు ఘన స్వాగతం

ధర్మపురి: రాజారాంపల్లి గ్రామానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. గ్రామ శివారులోని మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సీఎంకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం కాన్వాయ్ ద్వారా సభా వేదిక వద్దకు సీఎం చేరుకున్నారు. వేదిక పైకి వచ్చిన సీఎం పలువురు నాయకులు పుష్పగుచ్చం అందించి సత్కరించారు.

●సీఎం సమక్షంలో పలువురు చేరిక

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం మండలంలోని రాజారాంపల్లి గ్రామ శివారులో జరిగిన జన జాతర ఎన్నికల ప్రచార సభకు హాజరుకావడానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పలు ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు, పలువురు చోటా మోటా నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. నేతలకు పార్టీ కండువాలను సీఎం రేవంత్ రెడ్డి కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

ప్రజల కోసం కొట్లాడితే నాపై 109 కేసులు

● 12సార్లు జైలుకు పోయిన చరిత్ర నాది ● బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

హుజూరాబాద్, మే 5: ప్రజల కోసం కోట్లాడితే తనపై 109కేసులు నమోదయ్యాయని, ఇప్పటి వరకు 12సార్లు జైలుకు పోయిన, ఇవన్నీ నా కోసం.. నా కుటుంబం కోసం కాదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కు మార్ అన్నారు. శుక్రవారం రాత్రి హుజూరాబాద్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్, ఎప్పుడైనా మీ వద్దకు వచ్చారా, ఆయన ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్-వరంగల్, సిద్దిపేట-హనుమకొండ ప్రధాన రహదారులను ఎందుకు విస్తరించలేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఆ పార్టీ కార్యకర్తలు ఎవరైనా గుర్తు పడుతారా... అసలు ఆయన లోకలా...? నాన్ లోకలా...? అని ఎవరికీ తెలువదన్నారు. ఫోన్ ట్యాపింగ్ డబ్బులతో టికెట్ తెచ్చుకొని, ఆ పైసలను పంచి గెలువాలని చూస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వ్యక్తి అమెరికాలో ఉన్నాడు. అతనిని మోదీ ప్రభుత్వం రాగానే గుంజుకవస్తామన్నారు. ముగ్గురు అభ్యర్థుల్లో బేరీజు వేసుకొని ఓటు వేయాలన్నారు. తాను ఎంపీగా ఉన్న ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధి అభివృద్ధికి రూ. 12వేల కోట్లకు పైగా నిధులు తీసుకు వచ్చానన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పక్షాన కోట్లాడిన చరిత్ర తనదన్నారు. మోదీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని అబద్ధాలు చెబుతున్నారన్నారు. కేసీఆర్ పార్టీకి ఏం చూసి ఓటు వేయాలన్నారు. ఎన్నికలప్పుడే ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తారన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పోరాడేదే బీజేపీ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, డాక్టర్ జి మనోహర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాడ గౌతమ్‌రెడ్డి, గంగిశెట్టి రాజు, పైళ్ల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

వెలిచాలకు మద్దతుగా ప్రచారం

కొడిమ్యాల, మే 3 : కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరుతూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండలంలోని పూడూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. మండలంలోని తిర్మలాపూర్, దబ్బుతిమ్మయ్యపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కరీంనగర్ ఎంపీగా రాజేందర్ రావును గెలిపించాలని ప్రచారం చేశారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లను అందించారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావు చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో టీపీసీసీ కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు ముత్యంరెడ్డి, రాజు, గంగయ్య, రాజు ఉన్నారు.

అవినీతిరహిత పాలన మోదీతోనే సాధ్యం

● బీజేపీ నేత డాక్టర్ వికాస్‌రావు

కథలాపూర్, మే 3 : అవినీతిరహిత పాలన నరేంద్ర మోదీ కేరాఫ్ అడ్రస్ అని, దేశం సుభిక్షంగా ఉండాలంటే బీజేపీ వల్లే సాధ్యమని బీజేపీ నియోజకవర్గ నేత డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంట, రాజారాం తండా, పెగ్గెర్ల, గంభీర్‌పూర్ గ్రామాల్లో పర్యటించారు. ఎంపీ సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కథలాపూర్ బీజేపీకి కంచుకోట అని బీజేపీకి మెజారిటీ రావడం ఖాయమన్నారు. కరోనా సమయంలో టీకా వేయించి లక్షలాది ప్రాణాలు కాపాడారని, ఉచిత బియ్యం పంపిణీ, రైతులకు పీఎం కిసాన్‌తో పెట్టుబడి సాయం వంటి పథకాలు ప్రపంచ దేశాలను ఆకర్షించాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి, రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, బద్రి సత్యం, పిడుగు ఆనందరెడ్డి, మల్యాల మారుతి, వినోద్‌రెడ్డి, గాంధారి శ్రీనివాస్ ఉన్నారు.

ఎన్నికల నియమావళి ప్రకారం విదులు నిర్వహించాలి

కోరుట్ల రూరల్, మే 3 : ఎన్నికల నియమావళి ప్రకారం విదులు నిర్వహించాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎన్నికల శిక్షణ తరగతులను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు సలహాలను అందించారు. ఎన్నికలపై శిక్షకులు ఆందే శివప్రసాద్, లింబగిరి స్వామి, నల్ల శంకర్, చిన్నయ్య, జుంబర్తి శంకరయ్య, విక్రం, నవీన్‌లు ఎన్నికల నియమావళిని సిబ్బందికి వివరించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

కథలాపూర్, మే 3 : కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు మండలంలోని తక్కళ్లపల్లి, కథలాపూర్, దుంపెట గ్రామాల్లో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామి కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వినోద్‌కుమార్ గతంలో చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. జడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు వర్దినేని నాగేశ్వర్‌రావు, గుండారపు సౌజన్యగంగాధర్, జలంధర్, రవి, ఎక్బాల్, కేసరి సాయన్న, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రఫీ, మాజీ ఎంపీపీ నాంపల్లి లింబాద్రి, ఎంపీటీసీ మల్యాల రమేష్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వేణుగోపాల్, దశగౌడ్ ఉన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్ల కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట, మే 3: ఎల్లారెడ్డిపేట మండలం ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అజీమొద్దీన్, ఉపాధ్యక్షులుగా కుబేరస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తిరుపతియాదవ్, కోశాధికారిగా శ్రీధర్, సహాయ కార్యదర్శిగా హరీష్, గౌరవ సలహాదారులుగా ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్‌చారి, ఫక్రుద్దీన్, షాదుల్, కార్యవర్గ సభ్యులుగా రాజు, నర్సింహాచారి ఎన్నికయ్యారు.

కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి సురేశ్ గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

వేసవిలో నిరంతరం విద్యుత్ సరఫరా

సిరిసిల్ల రూరల్, మే 3: వేసవిలో కోతలు లేకుండా నిరంతరం వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేయాలని కరీంనగర్ ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ గంగాధర్ సెస్ అధికారులకు సూచించారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని చంద్రంపేట 33/11 విద్యుత్ సబ్ స్టేషన్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లాలో 33/11 కేవీ ఫీడర్స్‌ను ఇన్‌స్పెక్షన్ చేయాలని సెస్‌ఏడీఈ, ఏఈని ఆదేశించారు. 11 కేవీ ఫీడర్స్‌లో అంతరాయాల గురించి సెస్‌ఎండీని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డీఈ రాజం, ఏడీఈ ప్రదీప్, ఏఈ పాల్గొన్నారు.



తనిఖీ చేస్తున్న అధికారులు

అభివృద్ధిని విస్మరించి బీజేపీ మత రాజకీయాలు

● కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్

ఇల్లంతకుంట, మే 3: అభివృద్ధిని విస్మరించి బీజేపీ నాయకులు మత రాజకీయాలు చేస్తున్నారని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్నర్‌లో మాట్లాడారు. ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఏనాడూ ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. బడి, గుడి తేలేని సంజయ్ ఎన్నికలు వచ్చేసరికి దేవుడి పాట పాడుతున్నాడని విమర్శించారు. మోసపూరిత వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఆశీర్వదించి బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకను అవుతానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే కరువు వచ్చిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎండా కాలంలోనూ మండలంలో వాగులు పారాయని, నేడు ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, న్యాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, జడ్పీవైస్ చైర్మన్ సిద్దం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహరెడ్డి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు తిరుపతిరెడ్డి, అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్, ప్యాక్స్‌వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, నాయకులు గడ్డం నాగరాజు, చింతపల్లి వేణురావు, రఘు, సాదుల్, అనీల్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.



ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న వినోద్‌కుమార్